
# నిచ్చెనల

# సుఖానికి



అందుచేత ప్రతి మనిషీ సుఖానికి నిచ్చెనలు వేసే ప్రయత్నం చేస్తాడు. ఈ ప్రయత్నాన్నే మనం జీవయాత్ర అంటున్నాం. ఆ నిచ్చెనల గొడవ వదిలేస్తే జీవిత సంఘర్షణ. నిజమైన జీవిత సంఘర్షణ ఆరంభమయేదాకా మనిషి నిర్మించేది ఉత్త గాలిమేడలు మాత్రమే.

గాలిమేడలు అశాశ్వతమైన ఆనందాన్నిస్తాయి గానీ అందులో వాస్తవమైన - భౌతికమైన -

## కొడవటిగంటి కుటుంబరావు

సుఖం ఏమీలేదు. కొందరు కుర్రాళ్లు ఇంజను డ్రైవరు కావాలనీ, కారుడ్రైవు చేయాలని కోరుకుంటారుట. వాస్తవ జీవితంలో డ్రైవర్లకు పెద్దగా ఏమీ లేదు: కాని ఈ పగటి కలలు వాళ్ళ కానందాన్నిస్తాయి.

అసలైన నిచ్చెనల గొడవ జీవిత సంఘర్షణలోనే ఆరంభమవుతుంది. ఒక అందమైన అమ్మాయిని పెళ్ళాడటం, ఒక మెడికల్ సీట్ సంపాయించడం, ఒక చిన్న ఇల్లు కట్టుకొనడం ఓ పదివేలు కట్నం రాబట్టటం, ఓ పంచాయితీ బోర్డు ఛైర్మన్, పార్లమెంటు సభ్యత్వమో సంపాదించటం, ఓ లక్ష రూపాయలు పోగు చెయ్యటం - ఇలాంటి కోరికలు తీర్చుకోవటానికి కృషి చేస్తున్నవారంతా సుఖానికి నిచ్చెనలు వేస్తున్నవారే.

అందరి నిచ్చెనలూ ఒక ప్రమాణంలో ఉండవు. అందులో కొన్ని పొట్టివి, కొన్ని పొడుగువి; కొన్ని గట్టివి, కొన్ని ఓటివి, పొట్టి నిచ్చెనలు పట్టుకు తిరిగేవాళ్ళు అల్ప సంతోషులు. మరి పొడుగు నిచ్చెనలు పట్టుకు తిరిగేవారు దురాశాపరులు. ఈ విషయంలో నేషనల్ ఆవరేజ్ ఒకటుంటుంది.

చాలామంది డబ్బుకు నిచ్చెన వేస్తారు. డబ్బుతో చాలా సుఖాలు లభ్యమవుతాయి గనక వాళ్ళను తప్పు పట్టలేం. కొద్దిమంది ఛాందసులు కీర్తికి నిచ్చెనలు వేస్తారు. వీరిలో కొందరు పుష్కలంగా డబ్బుండి, అది అనుభవించే గీత లేనివాళ్లు. గొప్ప కళాభిమానుల మనిపించుకొందామనో, గొప్పవాళ్ళతో భుజాలు రాచుకుతిరిగి వాళ్ళ జాబితాల్లో చేరదామనో, గొప్పహోదాలు నిర్వహించుదామనో వీళ్లు ఉన్న డబ్బును ఎడా పెడా ఖర్చు పెట్టేస్తారు. వాళ్ళవి ఒకవిధమైన తలకిందుల నిచ్చెనలు.

నిచ్చెనలు వేసేవాళ్లంతా ఒక లెవెల్ లో ఉండరు. కొందరు నేలమీద నిలబడితే మరి కొందరు తను నిచ్చెనలను పై అంతస్థుల నుంచి ఇంకా పై అంతస్థులకు వేస్తారు. "మనం ఉన్నచోటు బాగానేఉంది. ఇంకెక్కడికీ ఎక్కక్కర్లేదు. ఇక్కడే ఉండిపోదాం" అనుకునేవాళ్ళు చాలా అరుదు. వాళ్లను లోకం జీవచ్ఛవాలకింద గణిస్తుంది.

అ కారణంచేతనే ఈ నిచ్చెనల ఆటకు "అయిపోవటం" అంటూ ఉండదు. ఒకనిచ్చెన ఎక్కిన అదృష్టశాలి అక్కడ ఆగిపోయేటందుకు లేదు, మరొక నిచ్చెన చేతబట్టుకుని దాన్ని ఎక్కడో ఒకచోట వేసి మరింత పైకెక్కి - లేదా జీవచ్ఛవాల లిస్టులో చేరి అయినా పోవాలి.

ఈ చిక్కు కీర్తికి నిచ్చెనలు వేసే వాళ్లకు అంతగా వర్తించదు. రచయితలుగాను, కవులుగాను, నటులుగాను, గాయకులుగాను కీర్తికేటలాగ్‌లో పేరు నమోదు చేయించుకున్న అదృష్టవంతులు మరో నిచ్చెనకోసం వెతుక్కోకుండా యావజ్జీవమూ ఆ కీర్తిలో ఓలలాడవచ్చు. ఒక్క 'ఎలిజీ'తో గ్రే ఇంకా పేరు మోస్తూనే ఉన్నాడు. పాతిక ఏళ్ళ క్రితం రిటైరైపోయిన మన కళాకారులను మన ప్రభుత్వం గౌరవ బిరుదనామాలిచ్చి సత్కరించటం మనం చూస్తూనే ఉన్నాం.

ఒక లక్ష మీదికెక్కి పదిలక్షలకు నిచ్చెన వేసేవాడు, పదిలక్షలకు నిచ్చెన వేసి ఉన్న లక్షకూడా పోగొట్టుకోవచ్చు. ఒక్కసారి కీర్తి సంపాదించుకున్నవాడు మరింత కీర్తి కోసం గాలిలో నిచ్చెనవేసి కిందపడినా వెనకటి కీర్తి మీదనే పడతాడు గాని అంతకు దిగజారిపోడు. ఇలాటి సేఫ్టీకుషన్ ఉండబట్టే కొందరైనా కీర్తికి నిచ్చెనలు వెయ్యటమంటూ జరుగుతున్నది.

నిచ్చెనలలో తేడాలు వ్యక్తులమధ్య ఉన్నట్టే దేశాల మధ్య కూడా ఉన్నాయి. అమెరికావి పెద్ద నిచ్చెనలు, రష్యావి కూడా పెద్దవే. మొత్తంమీద ప్రాచ్యదేశాల నిచ్చెనలకన్న పాశ్చాత్యదేశాలవాళ్ళ నిచ్చెనలు చాలా నిడుపు. కొన్ని ప్రాచ్యదేశాల జాతీయాదాయం మరి కొన్ని పాశ్చాత్య దేశాల జాతీయ ఋణంకన్నా తక్కువ ఉంటుంది. ఒక దేశంలోని తలసరి సాలీనా ఆదాయం, మరో దేశంలో ఏడా[illegible]

తనాన్ని మొదట్నుంచి, చివరిదాకా నిలుపటం, ముఖ్యంగా రాధ తన తప్పు చెప్పినప్పటికీ, సహృదయంతో ఆమెను స్వీకరించి, దానికి కారకుడైన వ్యక్తి పేరయినా కనీసం అడగకుండా వుండటం, అతనిలోని విశాల హృదయాన్ని చాటుతోంది. నిజానికి ఈ కథను ఒక పెద్ద నవలగా రూపొందించవచ్చు. చదివిన ప్రతి పాఠకుడి మనస్సులో తప్పకుండా సత్యనారాయణ పాత్ర నిలిచిపోతుందనటంలో సందేహంలేదు. ఏది ఏమైనా ఇటువంటి చక్కని రచనను అందించిన రచయిత్రి [illegible]గారికీ, ప్రచురించిన మీకూ నా హృదయపూర్వక అభినందనలు.

నా రాయుడుశెట్టిగారి "మాతృప్రాయంగా" మధురంగా ఉంది.

పులిపాక ప్రభాకరం
సికింద్రాబాదు.

ఎడిటర్జీ :

దీపావళి 'జయశ్రీ' ఆశించినదానికంటే అద్భుతంగా వెలువడిందని తెలిపేందుకు సంతోషం. శ్రీమతి అచ్యుతవల్లిగారి "వాళ్ళెందుకు పెళ్ళిచేసుకోలేదు?" అన్న కథానిక ఉత్తమంగా వుంది. నిర్దిష్టమైన పాత్ర పోషణతోపాటు, కథలోని బలమైన సంభాషణ ఈ కథానికకు బాగా వన్నె తెచ్చాయి. ముఖ్యంగా కథాంతంలో చక్కని "ట్విస్ట్" ఇచ్చి కథను ముగించటంలో రచయిత్రి చూపిన నేర్పు ఆమె ప్రతిభకు నిదర్శన మనవచ్చు.

తెలుగు కథాలోకంలో ప్రస్తుతం ప్రముఖస్థాన మాక్రమించిన రచయిత్రులందరి రచనలూ చదివేందుకు పాఠకులకు ఈ సంచికద్వారా అవకాశం కల్పించిన సంపాదకులకు మరోసారి అభినందనములందజేస్తూ.

—తెన్నేటి రామారావ్,
[illegible] (ఒరిస్సా),

అర్యా,

నా అభిమాన రచయిత్రి యద్దనపూడి సులోచనారాణిగారి సీరియల్ ప్రచురిస్తున్నందుకు నా ధన్యవాదాలు. క్రొత్త సీరియల్ ప్రారంభం లోనే ఎంతో బాగుంది.

వారసత్వం, మళ్ళీ పాతకథేనా?, శిక్ష- కథలు నాకు చాలా నచ్చాయి. నవ్యతగల పై కథలు అందించినందుకు రచయిత్రులకు, మీకు నా ధన్యవాదాలు.

బాసాని సుదర్శన్‌రెడ్డిగారి లేఖ లేకపోవడం ఒక లోటు.

చంద్రకాంత్, మెదక్
వరంగల్.

మహాశయా!

ప్రఖ్యాత రచయిత గోరాశాస్త్రిగారి "త్రిభుజాకార దృశ్యాలు" చాలాసహజమైన ధోరణిలో సాగుతున్నాయి. సినిమాలలో కామప్రేరణ దృశ్యాలను వారు సమర్థించిన విధానం చాల చక్కగాఉంది. చార్లెస్ డికెన్స్ తమ పికెవిక్ పేపర్సులో సమాజాన్ని ఏవిధంగా వ్యంగ్యంగా చిత్రించారో ఆదే దోరణిలో వీరి "త్రిభుజాకార దృశ్యాలు" సాగుతున్నాయి. రచయిత అల్ప విషయాన్ని యితివృత్తంగాతీసుకొని రాసినంత మాత్రాన అల్పులు కాలేరు. మీరు సెప్టెంబరు సంచికలో ప్రచురించిన దేవంబట్ల నాగేశ్వరశర్మగారి లేఖ నన్నెంతో విచారపరచినది. వారికి సమాధానంగా ఈ లేఖ వ్రాశాను.

యన్. చలపతిరావు.
విశాఖపట్టణం.

ఎడిటర్ శ్రీ సుధానిధిగార్కి,

నవంబరు నెల 'జయశ్రీ'లో శ్రీమతి లత వ్రాసిన 'ఒంటరిగా సలీమ్' కథలోని కొన్ని అంశాలతో నేను ఏకీభవించలేక పోతున్నాను. ముఖ్యంగా రచయిత్రి అక్బరును గురించిన ఊహాగానం ఏమంత సమంజసముగాలేదు. భారత చరిత్రలో పేరెన్నికగన్న అక్బరు చక్రవర్తిని కామాంధునిగా చిత్రించుట శోచనీయము. హిందూ స్త్రీలను వివాహం చేసు

కొనుచే అందుకు నిదర్శనం అయితే ఆయన బొట్టు ఎందుకు పెట్టుకునేవారు ? గోవధ ఎందుకు నిషేధించినాడు? తలపన్ను, యాత్రీకుల పన్ను ఎందుకు తొలగించినాడు? వీటికిగల కారణములే ఆయన హిందూ స్త్రీని వివాహమాడుటకు కూడా కారణము. తన కుమారునకు కూడా హిందూస్త్రీ నిచ్చి వివాహము చేసినట్లు చరిత్ర చాటుచున్నదిగదా! దానికి కారణము అనార్కలిని సలీమ్‌నుంచి దూరముచేసి తను పొందుటకని రచయిత్రి భావన అయివుండవచ్చు. కాని అందుకు అసలు కారణము అతని కామాంధత కాదు గాని అయన ఔదార్యము కూడా కాకపోవచ్చును. అది అతని అఖండ రాజనీతిజ్ఞత. అందుకే ఆయన రాజ్యమును సుస్థిరముగా లేని నాడు ప్రక్కలో బల్లెమువలె నున్న హిందువువులను జయించుట కష్టమని గ్రహించినాడు. అందుచే వారితో సంబంధ బాంధవ్యములను ఏర్పరుచుకొనినాడు. వారి ప్రేమాదరములు పొందుటకు హిందువులనుకూడా ముస్లింలతో సమానముగాచూసినాడు. పెద్దపెద్ద పదవులందుంచి గౌరవించినాడు. రాజాతోడకమల్, బీరబల్ మొదలైనవారంతా హిందువులేకదా! అదియునుకాక, రచయిత్రి అక్బరు అనార్కలిని కామాంధతచే పొందగోరి నాడనుట విచిత్రము. తన రచనా పాటవంతో ప్రజానురంజకుడైన ఒక ప్రముఖ చక్రవర్తిని దూషించుట భారత చరిత్రకే అవమానకరం. మహమ్మదీయుడైనా, హిందువుడైనా చక్రవర్తిఅయినాడు రాజ్యసుస్థిరతకు, ప్రజాక్షేమానికి పాటుబడుటలో తప్పులేదు. అక్బరు నిజానికి అనార్కలిని కోరలేదు. కాని సలీమ్ ఆమెను వివాహం చేసుకొనుటకు ఆయన అంగీకరించలేదు. దానికికూడా కారణం రాజకీయమైనదే! ఒక చవుకబారు బజారు నాట్యకత్తె మహారాణి కావటం ప్రజలు, సామంతులు ఇష్టపడరు. తత్ఫలితం రాజ్యసంక్షోభం. ఈ విషయం చరిత్ర నెరింగిన పాఠకలోకం గ్రహించక పోదు!

నండూరి రంగనాయకమ్మ, గుంటూరు.

ఆర్యా,

నవంబరు జయశ్రీ (రచ... సంచిక)లో ఉత్తరాలు శీర్షికలో జ్యోతి... నాడగారు వ్రాసిన ఉత్తరం చదివాక ... వ్రాయాలనిపించింది.

వారన్నట్లు భానుమతి రచయిత్రిగా, గా... నిగా, గొప్ప నటిగా ప్రజల హృదయా... చూర గొనవచ్చు. అయితే...? అంతమా... చేత ఆమె నటన బాగుండకున్నను మెచ్చు... వలసిన అవసరమేధి...? కనుపించదే.. నటీ, నటుల నటనను పరీక్షించి మంచిచెడ్డల నిర్ణయించు వంతు ప్రేక్షకులదే కదా? ... అలాంటి ప్రేక్షకులే లేరు అన్నదానికి ... అవును అన్నంత మాత్రాన చెల్లుతుందా?

అంతస్తులు చిత్రంలో భానుమతి లం... వోణి వేసినంత మాత్రాన పదహారేండ్ల ప... చుగా భావించడం తప్పుగాదా? అన్నా... అంటే దాని అర్థం...? ప్రతి సినిమా ... నాయకి లంగా వోణీలు ధరించటం పరిపాటి అలాంటప్పుడు ప్రేక్షకులు వారందరి వయస్సు మళ్ళిన పెద్దమ్మలని తలచుకోవాలా

భానుమతిగారికి "సాహిత్యఅకాడమీ" బహుమతి లభించడం వారికి ఆనందంతో బాటు ఆశ్చర్యం కూడా కల్గించిందన్నారు. అవును ఆమెకే కాదు యావదాంధ్రుల బుర్రలలో మెదిలిన తెలుకొండి లాంటి ప్రశ్నేమిటో తెలుసుకుంటే... ఆమెకాశ్చర్యం కలగడంలో తప్పేమిటి అనిపిస్తుంది. అంతగా చూసే ... బహుమతిని అందుకోదగ్గ మంచిరచనలే లేవా కొల్లలు, కోకొల్లలుగా ఉన్నాయి; అటువం... టప్పుడు బహుమతి అత్తగారి కథలకు లభించడంలో గల ఆంతర్యం?

మొత్తానికి జ్యోతిగారు భానుమతిని సమర్థిస్తూ ఆమెకు గర్వం లేదనే విషయాన్ని వెల్లడించారు. నిజమా...? "సాహిత్య అకాడమీ" బహుమతి సందర్భంలో ముప్పాళ్ళ రంగనాయకమ్మ గారికి, భానుమతిగారికి జరిగిన వాదం వింటే ఆ సంగతి తెలుస్తుంది.

— కె. బి. యాదగిరి, లింగాల ఘణపురం.